సువర్ణ శ్రీకృష్ణమూర్తి—తెనాలి.
సువర్ణ శివనారాయణమూర్తి—విజయవాడ

కళాపోషక
శ్రీ పి. బి. సుబ్బారావు
నిర్యాణం 29—3—1980
ఓ! ప్రియమైన మన మనిషీ! నీకు జోహార్లు!
కళాభారతి
తెలుగు సాంస్కృతిక సమితి,
చుద్రాసు—17.

నేడే విడుదల మ్యాట్నీతో ప్రారంభం

విజయవాడ	—	విజయటాకీసు
రాజమండ్రి	—	విజయ
నెల్లూరు	—	అనిత
హైదరాబాద్	—	సంధ్య 70ఎం.ఎం., స్పెషల్ నూన్ షోలు
సికింద్రాబాద్	—	అలంకార్
విశాఖపట్టణం	—	ప్రభాత్ 3-4-80 నుండి
వరంగల్	—	శ్రీనివాసమహల్ 3—4—80నుండి
కాకినాడ	—	లీలామహల్ (తదువరిచిత్రం)

జమీందారు
శ్రీలక్ష్మీనారాయణ
ఎంటర్‌ప్రైజెస్

నిర్మాత: యస్.డి.లాల్ దర్శకత్వం: పురుషోత్తమరెడ్డి సీతారామస్వామి సంగీతం: సత్యం లక్ష్మణరావు

నేడే విడుదల! మ్యాట్నీతో
విజయవాడ: శ్రీదుర్గాకళామందిరం
వైజాగ్ : శ్రీసరస్వతి
గుంటూరు : హరిహరమహల్
కాకినాడ : థియేటర్ కల్పన
త్వరలో మిగతా ముఖ్యకేంద్రాలలో!



A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)

రీజినల్ మేనేజరు వారి కార్యాలయము
రాయలసీమ ప్రాంతము : కర్నూలు.

Lr. No. 643/B/RM/80

రీ-టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన మార్గములలో వివిధ పాలసేకరణ కేంద్రములనుండి పాలను లారీల ద్వారా రవాణాచేయుటకు మరియు పాలు సరఫరాచేయుటకు నీలువేసిన టెండర్లు పోటీదారులు కోరబడుచున్నవి.

వరుస నెం.	రూటుపేరు	కాంట్రాక్టు కాలపరిమితి	రోజుకుసుమారు రాను పోను దూరము	కట్టవలసిన ధరావతు సొమ్ము
				రు.
1.	దొర్నిపాడు—ఆళ్ళగడ్డ నంద్యాలపురం—నంద్యాల	ఒక సంవత్సరం	227 కి.మీ.	2 000
2.	నేల్పనూర్—నంద్యాల గాజులపల్లి—నంద్యాల	—డిటో—	227 కి.మీ.	2 000
3.	భీమునిపాడు—నంద్యాల యూళ్ళూరు—నంద్యాల	—డిటో—	235 కి.మీ.	2 000

2. టెండరు షెడ్యూలుతోపాటు నియమ నిబంధనలు రు. 10.50 ఒక్కొక్క మార్గమునకు చెల్లించి ఆఫీసు పనివేళలందు తేది: 21—4—80 మధ్యాహ్నం 2 గం. లకు క్రింద సంతకందారుని నుండి పొందవచ్చును.
3. టెండరుదార్లు ప్రతిరూటుకి రు. 2 000 ధరావత్తు కెనరా బ్యాంకు లేదా స్టేటు బ్యాంకునందు డిమాండు డ్రాఫ్టు మేనేజింగు డైరెక్టరువారిపేర్న తీసుకొని జతపరచవలెను.
4. టెండర్లు తీసుకొను ఆఖరుతేది: 21—4—80 మధ్యాహ్నం 3 గం. లు.
5. టెండర్ల అదేరోజు అనగా 21—4—80 మధ్యాహ్నం 4.00 గం. లకు టెండరుదారులు లేక వారి ఆమోదితులైన ఏజంట్ల సమక్షంలో టెండర్లు తెరువబడును.
6. టెండరు రూటుపేరు నీలువేసిన కవరుపై స్పష్టముగా వ్రాయవలెను.
7. యే కారణము తెలుపకయే టెండర్లను వాయిదావేయుటకు, రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు మరియు మార్పులు చేయుటకు రీజనల్ మేనేజరువారికి హక్కు ఉన్నది.

(యం. సి. యస్. రెడ్డి)
రీజనల్ మేనేజరు,
ఎ. పి. డి. డి. సి. లిమిటెడ్,
కర్నూలు — 4.

DIPR No. 252/C4/Advt/80

దక్షిణ మధ్య రైల్వే

SOUTH CENTRAL RAILWAY

రైళ్ల వేళలు

1980 ఏప్రిల్ 1వ తేదీ నుండి సికింద్రాబాదు, హైదరాబాదు మరియు కాచిగూడ, స్టేషన్ల నుండి బయలుదేరు మరియు చేరు రైళ్ల వేళలు క్రమముగా ఈ క్రింది విధంగా నుండును.

సికిందరాబాద్ - బ్రాడ్‌గేజి

	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 06—30	రా. 08—15
హైదరాబాద్—వరంగల్ కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 06—00	ఉ. 09—25
కృష్ణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 01—15	మ. 01—45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ (బై—వీక్లీ)	మ. 01—55	సా. 05—45
ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ (బై—వీక్లీ)	మ. 01—55	ఉ. 05—45
(నడుచు రోజులు: శని మరియు బుధవారం)		
(బయలుదేరు రోజులు : ఆది మరియు బుధవారం)		
హైదరాబాద్—మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 04—35	ఉ. 7—45
గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 07—50	ఉ. 06—30
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 08—45	ఉ. 06—05
హైదరాబాద్—న్యూఢిల్లీ దక్షిణ ఎక్స్‌ప్రెస్	రా. 09—45	ఉ. 04—55
హైదరాబాద్—విజయవాడ పాసింజర్	ఉ. 07—25	రా. 09—50
రాయచూర్ పాసింజర్	ఉ. 07—35	ఉ. 11—35
హైదరాబాద్—నాగపూర్ పాసింజర్	ఉ. 10—15	సా. 05—35
పూనే పాసింజర్	సా. 05—35	రా. 11—25
మినార్ ఎక్స్‌ప్రెస్	సా. 04—40	ఉ. 11—20
నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 10—30	ఉ. 04—30
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 02—43	మ. 12—40

సికిందరాబాద్ - మీటర్‌గేజి

కాచిగూడ—అజ్మీర్ ఎక్స్‌ప్రెస్	రా. 08—45	ఉ. 04—30
(బై—వీక్లీ) (శనివారం & బుధవారాలు)		
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 05—30	ఉ. 08—55
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 06—50	ఉ. 11—35
సికిందరాబాద్—బెంగుళూరుసిటీ ఎక్స్‌ప్రెస్	రా. 09—20	ఉ. 05—20
ద్రోణాచలం పాసింజర్	ఉ. 05—50	రా. 08—50
కాచిగూడ—మన్మాడ్ పాసింజర్	ఉ. 06—15	రా. 10—20
మహబూబ్‌నగర్ పాసింజర్	ఉ. 08—40	సా. 06—15
నిజామాబాద్ పాసింజర్	ఉ. 10—35	ఉ. 09—50
కాచిగూడ—అజ్మీర్ పాసింజర్	మ. 03—20	మ. 01—30
కాచిగూడ—మన్మాడ్ పాసింజర్	రా. 09—45	ఉ. 07—15

హైదరాబాద్ - బ్రాడ్ గేజి

పర్లి—వైద్యనాథ్ పాసింజర్	ఉ. 06—40	రా. 07—30
పర్లి—వైద్యనాథ్ పాసింజర్	రా. 10—15	ఉ. 09—45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 06—00	ఉ. 07—35
హైదరాబాద్—విజయవాడ పాసింజర్	ఉ. 06—20	రా. 11—00
రాయచూర్ పాసింజర్	ఉ. 08—30	ఉ. 10—25
హైదరాబాద్—నాగపూర్ పాసింజర్	ఉ. 09—10	సా. 06—55
పూనే పాసింజర్	సా. 06—38	రా. 09—55
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 02—05	మ. 01—15
హైదరాబాద్—చెన్నపట్నం ఎక్స్‌ప్రెస్	మ. 03—55	ఉ. 08—25
హైదరాబాద్—వరంగల్ కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 05—25	ఉ. 10—10
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 07—10	ఉ. 07—10
హైదరాబాద్—న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్	రా. 08—55	ఉ. 05—45
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 09—30	ఉ. 05—10

కాచిగూడా - మీటర్ గేజి

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 06—02	ఉ. 08—34
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 06—10	మ. 12—15
సికిందరాబాద్—బెంగుళూరుసిటీ ఎక్స్‌ప్రెస్	రా. 09—44	ఉ. 04—40
కాచిగూడ—మన్మాడ్ పాసింజర్	ఉ. 05—30	సా. 11—05
ద్రోణాచలం పాసింజర్	ఉ. 06—09	రా. 08—15
కాచిగూడ—మన్మాడ్ పాసింజర్	రా. 08—55	ఉ. 08—00
కాచిగూడ—అజ్మీర్ ఎక్స్‌ప్రెస్ (బై—వీక్లీ)		
(శనివారాలు మరియు బుధవారాలు)	రా. 08—05	ఉ. 06—10
నిజామాబాద్ పాసింజర్	ఉ. 09—08	సా. 05—43
కాచిగూడ—అజ్మీర్ పాసింజర్	మ. 02—40	మ. 02—20
మహబూబ్‌నగర్ పాసింజర్	సా. 04—40	ఉ. 10—20

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Pathergatti, Hyderabad-2. Editor: S. Radha Krishna Phones: 2051 / 35867

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికీ విడిపించనివడ్డీలు

[1] రాధాకృష్ణా పాన్ బ్రోకర్స్, 3.12.56, ట్రంకు రోడ్డు, కావలి వారి తాలూకా కాలపరిమితి గడిచినప్పటికీ విడిపించని వడ్డీలు సీలు కేటలాగులో వివరించిన ప్రకారం 10.4.80 తేది పురదుం గం 10ం నుండి 3—12—56 ట్రంకురోడ్డు, కావలిలో బహిరంగముగా వేలము జరుపబడును.

[2] పి. ఆర్. అండ్ సన్స్, పాన్ బ్రోకర్స్, 8—77/2, రాజావీధి, గూడూరు వారి తాలూకా కాలపరిమితి గడిచినప్పటికీ పరిశీలన వడ్డీలు సీలు కేటలాగులో వివరించిన ప్రకారం 13—4—80 తేది పురదుం గం. 10ం నుండి 9/102 నలజాలమ వీధి, గూడూరులో బహిరంగంగా వేలం జరుపబడును.

[3] పి. సుమతీరాజారావు, పాన్ బ్రోకర్ 8/77 రాజా వీధి, గూడూరు వారి తాలూకా కాలపరిమితి గడిచినప్పటికీ విడిపించని వడ్డీలు సీలు కేటలాగులో వివరించిన ప్రకారం 13.4.80 మధ్యాహ్నం గం. 2ల నుండి 9/102 నలజాలమ్మగుడి వీధి, గూడూరులో బహిరంగంగా వేలం జరుపబడును.

గమనిక :— పై వేలమునకు సంబంధించిన ఆసామీలకు యెట్టి ఆక్షేపణలు వున్నను తగిన నిదర్శనములు చూపిన వారి వడ్డీలు వేలము నుండి విరమింపబడును.

కె. వి. రామకృష్ణారావు,
పాన్ బ్రోకర్స్ లైసెన్సు ప్రకారం ప్రభుత్వము నియమించిన వేలముదారు.
11/268, సంతపేట, నెల్లూరు.

ప్రకటన

పి. రాజ్‌లాల్ జైన్, పాన్ బ్రోకర్ 4/66 పోస్టాఫీసువీధి, రేణిగుంట వారి తాలూకున్ను, బి. పేమారావ్, పాన్ బ్రోకర్ 250, చిన్నబజారు, తిరుపతి, పి. ఆర్. అండ్ సన్స్, పాన్ బ్రోకర్స్, 8/77/2 రాజావీధి, గూడూరు వారి తాలూకు వేలకేటలాగులో వేలం జరుగుగోజున 10 పి.ఎం. అని అచ్చు తప్పు పడినది. 10ఎ.ఎం. అనినవరించుకొనవలయును.

కె. వి. రామకృష్ణారావు,
పాన్ బ్రోకర్స్ లైసెన్సు ప్రకారం ప్రభుత్వము నియమించిన వేలముదారు.
11/268 సంతపేట, నెల్లూరు.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసు,

చిత్రదుర్గ (కర్నాటక)
No. M1-FOC-SDL-DVG / 79-80
Dt. 21-3-80

ఇంటికు సంబంధించిన వారెవరికైనను

25—1—79 తేదీన శ్రీ గంధపు కలప దొంగరవాణా చేయుచుండగా చిత్రదుర్గం తాలూకా, చిత్రదుర్గ డివిజన్ బ్రహ్మసాగర్ బీటును సబ్‌ఇన్‌స్పెక్టరుచే పట్టుకొనబడిన నెం. ఎం. వై. యు—5157, ఇంజిన్‌నెం. 1500 గల కారును, 1976 కర్నాటక ఫారెస్టుచట్టం 71[ఎ]కి లెండవ సవరణ ననుసరించి సదరుకారును ప్రభుత్వము స్వాధీనపరచి చేసుకొనవలసినట్లు ఈనోటీ ద్వారా తెలియజేయబడుచున్నది.

ఇందుకు సంబంధించిన వారు తమ ఆక్షేపణలను ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా దాఖలు చేసుకొనవలెను. సదరు తేదీకి తర్వాత, నెం. ఎం వై యు—5157నంబరు వాహనమును కర్నాటక ఫారెస్టుచట్టం ఆటంపై సవరణ ననుసరించి స్వాధీనము చేసుకొని విచారణలో ఎక్స్‌పార్టీ నిర్ణయమును గైకొనబడును.

(సం.) డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
చిత్రదుర్గ.

పెండ్లికి ముందు - తర్వాత

Dr RAI (Govt. Regd)
సమయం : ఉ. 8 గం. నుండి 1 గం. వరకు, సా. 4 గం. నుండి 9.30 గం. వరకు. ఆదివారము సెలవు లేదు. ఫోన్: 74658.
రాయ్ మెడికల్ హాల్
సికింద్రాబాద్—ఫోన్ : 76795.

ప్రకటన

శ్రీనాథకావ్యపుస్తులు సూరి వెంకటసుబ్బయ్య గారికి కుమారుడు వెంకటేశ్వర్లు మైనరుగనుండగనే గార్డియన్ మేనమామ శివదరుపు సత్యనారాయణ తెలియజేయునది

పై మైనరు తాలూకు చిలకలూరిపేట తాలూకా రాజాపేట గ్రామంలోని 430, 433 సర్వే నెంబర్ల దాలా యు 9.00 భూమిని మూరి వెంకటసుబ్బమ్మగారి కేటాయింపుక్కలును లేకపోయినప్పటికిన్నీ, తాలూకాగా వెళ్లంపి లక్ష్మీనారాయణ వగైరాలు దుస్సలహాలను విని అన్యాక్రాంతములు చేయు ప్రయత్నములలో యున్నట్లు తెలియవచ్చినది. సదరు అన్యాక్రాంతములు మైనరుకు గల హక్కులను యేవిధముగాను బద్దలకొట్టలేని పర్యవసానములు తెలియపర్చడమైనది.

తెనాలి, మాధవపెద్ది నాగభూషణం,
25.3.80. అడ్వకేటు.

CHITRA-G-120 TEL

త్రివిధచర్యగల ట్రిలో
మరే ఇతర పేరెన్నికగన్న డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ

గోద్రెజ్

అంజలీపిక్చర్స్
కళే లోకాన్ని ఆకర్షిస్తున్న నవలా చిత్రం!
చంద్రప్రియ
కథ
నిర్మాత: ఆదినారాయణరావు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: వి. మధుసూదనరావు
సంగీతం: ఆదినారాయణరావు, సత్యం.
కథ: పాలుకూరి నాగలక్ష్మీదేవి
5 వ వారం

గంటల పంచాంగం

1980 [illegible] పం. ఏప్రిల్ [illegible] శుక్రవారం
శ్రీ క్రోధినామ [illegible]
బహుళ పక్షము తె[illegible]
సా. 4—04, [illegible] 8—22
10—05 [illegible]
1980 [illegible] 5 శుక్రవారం
బహుళ [illegible] 31 అనూరాధ
సా. 5—52 [illegible] II—47
1—[illegible]

ఆంధ్రపత్రిక

[illegible] యొక్క [illegible]
[illegible] తన సంబంధికగా
[illegible] వని సేయుకునికి
[illegible] ధర్మవిధములకెల్లన్.
(మహాభారతము.

శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర బహుళ చవితి
శుక్రవారం

రాజకీయ ప్రహసనం

శ్రీ చరణసింగ్ ఆయన మా[illegible] అనుచరుడు శ్రీ రాజనారాయణ[illegible] వ్యవహారం ఒక ప్రహసనంగా మారిపోయిందనవచ్చు. లోకదళ నాయకుడు శ్రీ సింగ్ తమ ఒ[illegible]ప్పటి భక్తుడిని పార్టీలోనుంచి తీ[illegible] వేశారు. శ్రీ రాజనారాయణ క్రమశిక్షణ లేకపోవటమే దీని కారణంగా అని ఆయన అంటున్నారు. క్రమశిక్షణ అనే మాటకి ఎన్నో అర్థాలు ఉంటాయి. శ్రీ సింగ్ నిర్ణయం ఎలాగ [illegible] అయిందో చెప్పటం కష్టం. [illegible] పార్టీ, నాయకత్వానికి [illegible] ఉండటం అని మాత్రం తరుచు అనలేరు. ఈ విషయంలో శ్రీ చరణసింగ్ మొదటి నుంచీ చంచలమయిన మనస్సుతోనే వ్యవహరిస్తున్నారని అనిపిస్తుంది. పదవులకోసం పార్టీ మార్చటంలో ఆయన ఆరితేరినవాడుగా పేరు తెచ్చుకున్నారు. జనతా పార్టీ అనేది ఏర్పడకముందు ఆయన అప్పటి కాంగ్రెసులో పేదీలువచ్చినప్పుడు పార్టీ మార్చుకొనటానికి వెనుకాడలేదు. జనతా ప్రభుత్వం కేంద్రంలో నడుస్తూ ఉండగా శ్రీ సింగ్ తాము శ్రీ మొరార్జీ దేశాయి నాయకత్వాన్ని గుర్తిస్తామని అంటూనే హఠాత్తుగా తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విశ్వాసరాహిత్యతీర్మానం ఉన్నప్పుడు పార్టీ మార్చారు. నిరంకుశ పరిపాలనకి నిరసనగా అవతరించిన జనతాపార్టీ పతనానికి ప్రధానకారకులు ఆయనే అంటే అతిశయోక్తికాదు. తరువాత శ్రీ సింగ్ ఎన్ని వివరణలు ఇచ్చినప్పటికీ అప్పటిలో తాము ప్రధానమంత్రి కావటానికి శ్రీమతి గాంధీ సహాయం పొందారనటంలోనూ సందేహంలేదు. ఇప్పుడు ఆయన రాబోయే శాసనసభల ఎన్నికలను గురించీ, క్రమశిక్షణను గురించీ మాట్లాడుతున్నారు. శ్రీ రాజనారాయణకి రాసిన ఉత్తరంలో శ్రీ సింగ్ తనకి మానసికంగా నిలకడలేదని తమ మాజీ అనుచరుడు అన్నంగారికు అభ్యంతరం తెలుపుతున్నారు. బహిష్కరణకి ప్రతీకారంగా శ్రీ రాజనారాయణ లోకదళం పార్టీనే రద్దు చేసివేశారు. ఆయనకి ఈ పని చేసే అధికారం ఉన్నదా, లేదాఅన్న ప్రశ్నమీద రావలసినంత చర్చ జరిగి తీరుతుంది. మాటలలో గెలుపులు సాధించామని ఎవరికివారు అనుకోవచ్చు. ఇంతలో ఎంతో కొంత బలం ఉన్న ప్రతిపక్షాలు కూడా క్షీణించిపోతాయి. రాజకీయాలలో ప్రాప్తి తగదని అనుకునేవారికి [illegible]యితం శ్రీయుతులు చరణసింగ్, [illegible]జనారాయణల ధోరణులు [illegible]యామయంగాఉండితీరుతాయి. [illegible]రు తమ కోపాలని తమ తోటి [illegible]ర్టీ వారిమీదా, ఒకరి మీద [illegible]రి రూతీర్చుకుంటున్నారు. సిద్ధాంతాలూ, సంప్రదాయాలమీదకాక వ్యక్తుల నాయకత్వం మీద మాత్రమే నమ్మకం కుదుర్చుకునే వారికి అయామయ పరిస్థితులు నిరంతర బలం చేకూరుస్తాయి. [illegible]ంచెం ఆలోచించి చూసిన[illegible]ట్లయితే శ్రీయుతులు చరణసింగ్, [illegible]జనారాయణల ప్రవర్తనలో కూడా సిద్ధాంతాలు, సంప్రదాయాలపట్ల గౌరవం కొట్టవచ్చినట్లు కనిపించదు. అధికారంలో ఉన్నవారితో అన్నిటిలోనూ నమ్మకంలేదటం వీరి లక్షణం అభిప్రాయం ఈనాటిది కాదు. కాని వీరిద్దరూ కలిసి అసమ్మతి విలువని తగ్గించి వేస్తున్నారని అనిపిస్తుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రోజు రోజుకీ బలహీనం అయిపోతున్న ఈ కాలంలో ఇది చాలా శోచనీయమయిన పరిణామం అనకతప్పదు.

స్వచ్ఛందంగా చక్కెర ధరల తగ్గింపుకై మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ప్రస్తుతం ఉన్న చక్కెర ధరలను ఇంతకుముందున్న స్థాయికి స్వచ్ఛందంగా తగ్గించ వలసిందిగా కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ చక్కెర పరిశ్రమకు సూచించారు.

చక్కెర పరిశ్రమ ప్రతినిధులతో వ్యవసాయమంత్రి సమీక్షణం చర్చలు జరిపారు. రిటైల్ ధరలు కూడా సహేతుకమైన పరిమితిలో ఉండేందుకు అందరు కూడుకుని పనిచేయవలసిందిగా ఆయన చక్కెర ఫ్యాక్టరీ ధరలు స్థిరంగా ఉండేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు.

న్యాయ సమ్మతమైన స్థాయికి ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు శ్రీ సింగ్ వక్కాణించారు.

ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా తీసుకుని దోపిడీ సాగించవద్దని చక్కెర ఫ్యాక్టరీలను హెచ్చరించినట్లు ఆయన చెప్పారు. చక్కెర పరిశ్రమకు కీలకం.

నంబర్ కమిటీ ఏదేని నిర్ణయాన్ని ప్రభుత్వం త్వరలో తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని వ్యవసాయ మంత్రి చక్కెర పరిశ్రమకు హామీ ఇచ్చారు.

తగినంత గడువు కూడా ఇవ్వకుండా నేరుగా ఆర్థిక సహాయం ఏర్పాటు చేయటం ద్వారా ఆర్థికపరిస్థితి మెరుగుపరచటం ద్వారా ఉత్పత్తి పెంచేందుకు చక్కెర పరిశ్రమ ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

ప్రముఖ చక్కెర పరిశ్రమ వ్యవస్థాపకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వచ్చే నెలలో హైదరాబాద్‌లో ఫీడర్ విమాన సర్వీసు

హైదరాబాదు, ఏప్రిల్ 3:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఫీడర్ విమాన సర్వీసు వచ్చే నెల మే మధ్యకాలంలో ప్రారంభం కానుందని రెవిన్యూ మంత్రి శ్రీ యు. జనార్దనరెడ్డి నగరంలో జరిగిన ఒక బహిరంగ సభలో తెలిపారు.

ప్రభుత్వ కార్పొరేషన్ నిర్వహించే ఈ సర్వీసు హైదరాబాద్— మద్రాస్ మధ్య రంగంగల్, నెల్లూరు, తిరుపతి ద్వారా నడుస్తుందని ఆయన చెప్పారు.

వింత సంఘటనలు

ధర్వాడ్, ఏప్రిలు 3 :

పశువులు ఉన్నాయా లేవా? అనేది ఇక్కడ లేదు. మనుష్య కాని కాన్పులన్నీ వింత సంఘటనలు జరిగినప్పుడు వాటిని పీరు పేరిట పూజించడం జరుగుతున్నదే.

ఇక్కడకు సమీపగ్రామం సిజాల్‌లో కలదోడ్ లో పేరుగల వ్యక్తి ఇంట్లో ఆవు వింత సంఘటనలు జరుగుతున్నట్లు వారు నమ్మేస్తున్నారు. ఆ ఇంట్లో ఇద్దరు పిల్లలు, పెద్దలు, పశువులు వరుసగా చనిపోతున్నాయి. [illegible] ఇంటికి వచ్చిన [illegible] ఇంటిలోని [illegible] చూస్తున్నారు. (హి. స.)

ప్రాంతీయ అసమానతల పెరుగుదల

అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన దేశాల, వర్తమాన దేశాల అభివృద్ధికి సహాయం చేయాలని మనదేశం ప్రపంచ సంస్థల వేదికల మీద గంభీరోపన్యాసం భద్రపరచబడగానే, అభివృద్ధి సాధించిన దేశాల నాయకులు ఎదురు తిరిగి, మీ దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మీరేం చేస్తున్నారో కాస్త చెబుతారా అని అడిగితే మనం ముఖం తప్పించుకోవాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక అఖిలభారత ఆర్థిక సహాయ సంస్థలు వివిధ రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధులు, ఇస్తున్న రుణాల తీరు చూస్తే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకే తమ నిధులను మరింతగా కేటాయిస్తున్నారని చెప్పడమవుతుంది.

అలాగే మన రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు పెట్టాలని కేంద్రంతో వాదిస్తూనే, మన వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధికి తగినంత ప్రయత్నం జరుగకపోవడంలో పరిశ్రమలు ఇదివరకే కేంద్రీకృతమయి ఉన్న ప్రాంతాల్లోనే ఇంకా ఇంకా పరిశ్రమలు నెలకొల్పటం జరుగుతోంది. ప్రాంతీయ అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి.

1978 జూన్ నాటికి డి. ఎస్. ఎస్. సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్రములో 304 భారీ, మధ్య తరగతి పరిశ్రమలు పనిచేస్తుండగా, 1980 జనవరి నాటికి ఆ సంఖ్య 353కు పెరిగింది. ఇదేంతో సంతోషకరమైన విషయం. ప్రాంతాలవారీగా - చూచుకుంటే కోస్తా ఆంధ్ర జిల్లాలలో 110 నుంచి 129కి, రాయలసీమ జిల్లాల్లో 48 నుంచి 52కు, తెలంగాణా జిల్లాల్లో [హైదరాబాదుతో సహా] 146 నుంచి 172కు పెరిగాయి. వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధిలో కూడా వెనుకబాటుతనాన్నే సూచిస్తోంది. కేవలం నాలుగు కొత్త పరిశ్రమలు మాత్రమే వెలిశాయి.

తెలంగాణా పది జిల్లాల్లో 26 కొత్త పరిశ్రమలు ఏర్పడితే, ఇందులో హైదరాబాదు, నెల్లూరు జిల్లాలలో పటంచెరువులోనే 21 పరిశ్రమలు ఏర్పడ్డాయి. అంటే మిగతా ఎనిమిదిజిల్లాల్లో 5 కొత్త పరిశ్రమలేర్పడ్డాయి అన్నమాట. నల్లగొండ, వరంగల్, అదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఒక్క కొత్త పరిశ్రమ కూడా నెలకొల్పలేదు. నిజామాబాదు, కరీంనగర్ జిల్లాల్లో ఒక్కొక్క కొత్త పరిశ్రమ మాత్రం ఏర్పడింది. దీనం కింద చీకటిలాగా రాజధాని నగరం చుట్టూ ఉన్న జిల్లాల్లో చీకటి తొలగిపోలేదు. పూర్వం నైజాం నవాబు జిల్లాలన్నిటినీ కొల్లగొట్టుకొనివచ్చి రాజధాని నగరంలో ఖర్చు చేసేవాడని విమర్శించేవాళ్లం. మరి, ఇప్పుడు మనం చేసేదేమిటి?

అలాగే కోస్తా ఆంధ్ర ప్రాంతంలో పారిశ్రామికంగా వెనుకబడిన శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో కొత్తగా ఒక్క పరిశ్రమా నెలకొల్పలేదు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో లింగు లింగమంటూ ఒకే ఒక కొత్త పరిశ్రమ వచ్చింది. పెరిగిన పరిశ్రమలన్నీ డబ్బున్న నెల్లూరు జిల్లాల్లోనే పెరిగాయి. వెనుకబడినతనాన్ని వెనక్కు నెట్టే లక్షణాలేమీ కనుపించుటలేదు.

ఈ పరిశ్రమల్లో పెట్టిన పెట్టుబడుల దృష్ట్యా చూచినా కూడా ఈ ప్రాంతీయ అసమానతలు కనిపిస్తాయి. 1980 జనవరి నాటికి రాయలసీమలో పెట్టుబడి 96 కోట్ల రూపాయలు అయితే, కోస్తా ఆంధ్ర జిల్లాల్లో 354 కోట్లు, తెలంగాణా జిలాల్లో 751 కోట్లు పెట్టుబడులు పెట్టడం జరిగింది. 1978 జూన్‌నాటికి పరిస్థితితో పోల్చి చూస్తే, తెలంగాణా జిల్లాల్లో 238 కోట్లు, రాయలసీమలో 45 కోట్లు, కోస్తా జిల్లాల్లో 20 కోట్లు పెట్టుబడులు పెరిగాయి. తెలంగాణా జిల్లాల్లో 1978లో 1980లో కూడా మొత్తం పెట్టుబడులలో మునూరుగా వరుసగా పెట్టుబడి హైదరాబాదు నగరం, పటంచెరువుల్లోనే ఉంది. మార్పు ఏమీలేదు. కోస్తా జిల్లాల్లో కన్నా రాయలసీమలో ఎక్కువ పెట్టుబడి పెట్టినట్లు కనుపిస్తుంది. దీనికి రాయలసీమలోని కర్నూలులో 45 కోట్లు పెట్టుబడితో పెట్టిన కాగితం మిల్లే ప్రధాన కారణం. అయినా రాయలసీమ వెనుకబడినతనం అలాగే ఉంది. రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడి పెట్టిన ప్రతి మూడు రూపాయల్లో ఒక రూపాయి హైదరాబాదు ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలోనే పెట్టడం జరిగింది. ఈ 18 నెలల కాలంలో తెలంగాణాలో పెరిగిన పెట్టుబడుల దోరణి చూస్తే, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు తెలంగాణాకు మధ్య అంతరం ఇదివరకటికన్నా పెరిగిందనే చెప్పాలి. అంతరాలు తొలగించేందుకు అవసరమయిన పారిశ్రామిక విధానాన్ని మనం రూపొందించుకోవాల్సి ఉంది.

—డి.ఎస్.ఎఫ్.

అభివృద్ధి కార్యక్రమాలు: ప్రధాని శ్రీమతి గాంధీకి పార్టీ ఎం ఎల్. ఏ ల వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని 18 మంది ఇందిరా కాంగ్రెస్ సభ్యుల ఒక ప్రతినిధి వర్గం నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు.

రాజ్యసభ ఎన్నికలలో రాష్ట్రం నుండి ఎన్నికైనందుకు ఇందిరా కాంగ్రెస్ సభ్యులు ప్రధానమంత్రి శ్రీమతి గాంధీని అభినందిస్తూ, పంపిన సందేశాన్ని ఈ ప్రతినిధి వర్గం ఆమెకు సమర్పించారు.

ఈ ప్రతినిధివర్గానికి శాసనసభా పక్ష ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వెంకట్రామయ్య నాయకత్వం వహించారు.

రాష్ట్ర ఇందిరా కాంగ్రెస్‌లో ఉన్న ఆరు మంత్రి వర్గం పట్ల ప్రధాని కటిన వైఖరి అవలంభించి, వారిపై చర్య తీసుకోవాలని ఈ ప్రతినిధివర్గం ప్రధానికి తెలిపింది.

అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగాలని పార్టీలో క్రమశిక్షణ అవసరమని వారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో కాం. కాం. అభ్యర్థులు గెలిచినందుకు ప్రధాని తమ సంతోషాన్ని వెల్లడించారని, ముఖ్యమంత్రిని, పార్టీ ఎం.ఎల్.ఎ.లను అభినందించారని శ్రీ వెంకట్రామయ్య చెప్పారు.

అరణ్య కాండ

* యామిజాల పద్మనాభస్వామి *

50 వ సర్గ

విపదో వాపురే వాతే
యదా రామో మహాబలః
నాపరాధ్యతి ధర్మాత్మా
కథం తస్య పరాధ్య సి 13

పక్షిలో ఉండవీ పటమనులో ఉండవీ ధర్మపరుడు, ధర్మబలుడు నువ్వు అయిన రాముడు దుష్ట వింతరేవివాడైనాడు. అకారణమైనా ఏ ప్రాణికీ ద్రోహం రలపెటడు. అలాటి ధర్మాత్ముడికి నువ్వు ద్రోహం ఎలా చెయ్యగలుగుతున్నావు ?

యది కూర్చుణభా హేతః
జనస్థాన గతః ఖరః
అలిపృత్త హతః పూర్వం
రాచేణ క్షిప్త కర్మణ 14

జనస్థానములో ఉంటూన్న ఖరాదులను రాముడు నిష్కారణంగా చంపలేదు. ఆ దుర్మార్గులు కూర్చుణ పృషించిన దుష్ట నాటకానికి రాముడు వాళ్ళని శిక్షించాడు. అది రాముని అన్యాయమన్నకు. నీ చెల్లెలి దుర్బుద్ధి అది. ఆడదని మాటలు అలంచేసుకునే బుద్ధి లేక ఖరుడు ఆపాంకారపరుడై హద్దుమీరి నడచినందుకు అంత ప్రయత్నం జరిగింది. సరిగా ఆలోచించు.)

ఆత్ర బ్రూహి యథా తత్వం
కి రామ స్య వ్యతిక్రమః
యుష్యత్వం లోకనాథస్య
భ్రాత్రాభార్యాం గమిష్యసి 15

తిన్నని బుద్ధితో సూటిగా ఆలోచించుకుని జవాబు చెప్పు. రాముడు ఏమి తప్పు చేశడని ఆ ప్రభువు భార్యను ఇప్పుడు నువ్వు యీ దుర్మార్గపరిణామానికి పాల్పడి తీసుకుని పోతున్నావు ?

(సశేషం)

అర్థికశాఖల అధికారులతో ప్రధాని చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు సంబంధించి ప్రధాని శ్రీమతి గాంధి నేడు వివిధ ఆర్థిక సంబంధశాఖల కార్యదర్శులతో చర్చలు జరిపారు.

మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరం చివరి కాలంలో దేశ పారిశ్రామికాభివృద్ధి మొదలయ్యే సూచనలు గోచరించాయి. పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకంగా వున్న సమస్యలపై ప్రధాని ఉన్నతాధికారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

హైదరాబాద్ టి.వి.

శుక్రవారం 4-4-80

విజ్ఞాన సంబంధ వార్తాచిత్రం, పాలు—చేపలు, రైతుల కార్యక్రమం, దీపసుందరి—మహిళా కార్యక్రమం, భాగ్యదర్శిని.

కుక్కలకు జీవితబీమా!

విజయవాడ, ఏప్రిల్ 2 : మనుషులు జీవితబీమా చేసుకోవడం, వస్తువులకు, పశువులకు చేయించడం మామూలుగా జరుగుతున్నదే. కాని కుక్కలకు కూడా బీమా చేయడమనేది మాత్రం విచిత్రంగా అనిపిస్తుంది. అయితే గత మార్చి 21వ తేదీన విజయవాడలోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ తన కొత్త పాలసీల క్రిందమూడు కుక్కలకు ప్రమాదాలు, రోగాలకు సంబంధించిన జీవిత బీమాలు చేయించింది.

రెండు, రెండున్నర సంవత్సరాల మధ్య వయసు గల ఈ మూడు కుక్కలకు యజమాని విజయవాడ ఓల్డు గ్రామమైన ఎనికేపాడుకు చెందిన శ్రీ బి. లగంధస్ అనే ఆయన. ఈ కుక్కలలో రెండు మగవి, ఒకటి ఆడది. తన కుక్కలకు జీవితబీమా చేయించి పాలసీ తీసుకోగానే శ్రీ లగంధస్ లుధియానాలో ఉన్నారు. వంచి జాతికి చెందిన ఈ మూడు కుక్కలు కెన్నెల్ క్లబ్‌ఆఫ్ ఇండియాలో సభ్యులు.

దినఫలం

4-4-80 శుక్రవారం

శక సం. 1902 చైత్రం — 15

మేషం • సాహిత్య కలారంగంలో మీ ప్రతిభ రాణిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. మీకృషి రాణిస్తుంది. పాత బకాయిలు వసూలు కాగలవు.

వృషభం • అధికారుల ఆదరణగలదు. ఆరోగ్య లోపముండదు. అయినవారి మూలాన లాభ ముండగలదు. ఉద్యోగంలో అభివృద్ధి, వృత్తిలో ప్రగతి గల దినం.

మిథునం • చిక్కిన అవకాశాలను జారవిడుచుకండి. కృషిలో మంచి చేయుకండి. ఉద్యోగం నూతనావకాశాలం లభించును. సేవా విషయాల్లో కాగలరు. ఆదిమంచిదే.

కర్కాటకం • ఆరోగ్య లోపంలేదు. కలారంగ ఖ్యాతి అతిశయిస్తుంది. అధికారుల ఆదరణగలదు. క్రీడారంగంలో ప్రవేశ మున్నవారికి అనుకూలదినం. వ్యాపారోద్యోగాలు బాగుంటాయి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

ఇం. కాం.లో చేరిక

హైదరాబాద్, ఏప్రిల్ 3 :

నాయకులు సభ్యులు శ్రీ కె వెంకటేశ్వర రావు ఆంధ్ర కాంగ్రెసు రాజీనామా అనంతరం ఇం. కాం. లో చేరారు.

తిరుమలగిరి మండలిలో ఇం. కాం. బలం 42కు పెరిగింది. అర్సు కాంగ్రెస్ బలం 7 కు తగ్గింది.

సింహం • మీ ఆలోచనలు ప్రకారం కార్యసాధన చేయగల్గుతారు. ముఖ్యవార్తలు ఉత్తరాల మూలాన అందగలవు. భూ, గృహ విషయాల ఉత్తమ ఫలితాలుంటాయి.

కన్య • మిత్ర సహాయం లభించగలదు. మీమాటకు విలువ పెరుగుతుంది. వాహన ప్రమాదం ఉండగలదు. జాగ్రత్త. ప్రయాణం మానుకో వలత మేలు.

తుల • ఆరోగ్యం బాగుంటుంది. వ్యాపారలోపముండదుగాని అధికారుల బెడద ఉండగలదు. నిత్యం ఆచరించే కార్యాలలో పొరబాట్లు తెలుస్తాయి. జాగ్రత్త.

వృశ్చికం • పోయిన వస్తువులు దొరుకుటయో, పాత బకాయిలు వసూలు కావటమో, వలనుగా ప్రయాణం సాగటమో, అనేకములు క్రొత్త విషయాలు తెలిసికలటం ఈ దినం సంభవం.

ధనుస్సు • మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. బాంధవులు వ్యాపారంలో పనిపూర్తి అందగలవు. మీ తండ్రి వారితో మర్యాద రాగలదు. వ్యాపారాలు పంచేదు.

మకరం • ఉద్యోగంలో అనుకూల మార్పులుంటాయి. మీ తెలివితేటలు రాణించగలవు. మీకు క్రొత్తగా కొన్ని అవకాశాలు దక్కగలవు. కృషి రాణించగలదు.

కుంభం • వ్యవసాయ రంగంలో, వ్యాపార రంగంలో, మీరు గావించే మార్పులు మంచి ఫలితాలనివ్వగలవు. సాధారణ వ్యవహారాలు బాగుంటాయి. స్వల్పధనాదాయమున్నది.

మీనం • ఆరోగ్య లోపంలేదు. కలారంగ ఖ్యాతి అతిశయిస్తుంది. అధికారుల ఆదరణగలదు. క్రీడారంగంలో ప్రవేశమున్నవారికి అనుకూలదినం. వ్యాపారోద్యోగాలు బాగుంటాయి.

పాకిస్తాన్‌కు సైనిక సహాయం ప్రతిపాదన రద్దు

న్యూఢిల్లీ ఏప్రిల్ 3:

పాకిస్తానుకు 40 కిట్ల డాలర్ల అర్థిక, సైనిక సహాయం అందించే యోచనను అమెరికా ప్రభుత్వం వదులుకున్నట్లు బ్రిటిష్ రేడియో సంస్థ బి. బి. సి. తెలిపింది.

పాకిస్తాన్‌కు సహాయం అందజేయడానికి సంబంధించిన పథకాన్ని ఆమోదించవలసిందిగా కాంగ్రెస్ (ప్రజా ప్రతినిధుల సభ) కుచేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు అమెరికా అధికార వర్గాలు తెలియజేసినట్లు బి. బి. సి. వాషింగ్టన్ విలేకరి పేర్కొన్నారు.

అఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ సైనికోక్యం అనంతరం అమెరికన్ ప్రభుత్వం పాకిస్తానుకు 40 కిట్ల డాలర్ల సహాయం అందజేయడానికి అమెరికా ముందుకువచ్చింది. అయితే ఇది చాలదని పాకిస్తాన్ తిరస్కరించింది. కాని గత నెలలో పాకిస్తాను ఈ విషయంలో పునరాలోచనలో పడింది.

కృంగిపోతున్న గ్రామం

పూంచ్, ఏప్రిల్ 2 : పూంచ్ జిల్లాలోని మండీ ప్రాంతంలో కొండల దిగువన ఉన్న బిలావార్ గ్రామంలో కృంగిపోతున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఈ గ్రామంలో ప్రజలు నివసించడం క్షేమకరమని భూతత్వపరిశోధన శాస్త్రవేత్తలు ప్రకటించారు.

జిల్లా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణులకు ప్రత్యామ్నాయ స్థలాలను సమకూర్చారు. 15 కుటుంబాలు నేరే పోటుకు తరలి పోతున్నాయి. కృంగిపోతున్న గ్రామాన్ని పి. టి. ఐ. విలేకరి సందర్శించారు. 20 ఇండ్లగోడలు పిట్టుపడడంకన్పించింది. యువివి నివిషంతోనయినా కూలిపోయేటట్లు ఉన్నాయి. గ్రామంలో సాగులో ఉన్న ప్రాంతంయావత్తూ దగ్గరలోని కాలువవేపు ఒరిగిపోతోంది. చాలా, ధనగారి అనే గ్రామాలు కూడా కృంగిపోతున్నట్లు వార్తలు అందాయి.

అణు ఇంధన కర్మాగారంలో ప్రమాదంవల్ల శిశు మరణాలు

హారిస్‌బర్గ్, పెన్సిల్వేనియా, ఏప్రిల్ 3

ఏడాది క్రితం అమెరికాలో అణుఇంధన కర్మాగారంలో ప్రమాదం జరిగిన నాటి ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో శిశు మరణాలు అధికమైనట్లు పెన్సిల్వేనియా ఆరోగ్య సంస్థ తెలిపింది.

1979, మార్చిలో అణు ఇంధన కర్మాగారంలో ప్రమాదం సంభవించింది. ఆతరువాత ఆరు నెలల కాలంలో కర్మాగారానికి చుట్టు ప్రక్కల గల 10 మైళ్ళ పరిధిలో శిశు మరణాలు ఎక్కువైనట్లు పెన్సిల్వేనియా ఆరోగ్య సంస్థ పేర్కొంది.

అయితే ఈ శిశు మరణాలు అధికం కావటానికి గల కారణాలు ఇంత వరకు తెలియ లేదని ఆ సంస్థ వివరించింది.

1977 ఏప్రిల్ — సెప్టెంబరు మధ్య కాలంలో అక్కడ ఏడాది లోపు వయస్సు గల పిల్లలు 20 మంది చనిపోయారు. 1978 లో అదే సమయంలో అక్కడ 14 మంది పిల్లలు చనిపోయారు. అయితే అణు ఇంధన కర్మాగారంలో ప్రమాదం జరిగిన తరాత 6 నెలల్లో 31 మంది పిల్లలు చనిపోయారు. ఈ సంఖ్య అంతకు ముందటి మృతుల సంఖ్యకు సగటున రెట్టింపు.

రేడియేషన్ ప్రత్యక్షంగా శిశు మరణాలు సంభవించడం కారణం కాకపోయినప్పటికీ. అయితే కారణాలు అన్వేషించవలసి ఉంది. అని అణు కర్మాగారంలో ప్రమాదం జరిగిన సందర్భంలో పెన్సిల్వేనియా ఆరోగ్య సంస్థ కార్యదర్శిగా ఉన్న పిట్స్ బర్గ్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డా. గోర్డాన్ మెక్లీన్ చెప్పారు.

సంజాయిషీ నోటీసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పూర్ణిమ హత్యకేసు విచారణలో లోక్‌సభ కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ జితేంద్ర సింగ్ గర్బా అనుమతిస్తున్న వైఖరిని దృష్టిలో పెట్టుకుని ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై.వి.చంద్రచూడ్ ఆయనకు నిన్న సంజాయిషీ నోటీసు జారీచేశారు.

పూర్ణిమ విచారణ హత్య కేసులో శ్రీ గర్బా పేరు నోడింస బడి ఉండటం సైగా వార్తా సంస్థలలో శ్రీ గర్బా చేస్తున్న ప్రకటనల పారి క్రమ శిక్షణను వ్యతిరేకంగా ఉన్నాయని, ఈ కారణంగా ఆయనను పార్లమెంటు ఎందుకు తొలగించరాదో తెలియ జేయాలంటూ శ్రీ గర్బాను శ్రీ చంద్రచూడ్ ఆదేశించారు. (పి.టి.ఐ.)

ఉగవాడి ఆరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 3.

నల్లగొండజిల్లాకు చెందిన ఒక వ్యక్తిని ఇక్కడలో బహిరంగ ప్రదేశంలో పోలీసు స్టేషన్ దగ్గర పోలీసులు ఆపారు. ఒక వాటు పని బయటకు వచ్చిన ప్రముఖ ఉగ్రవాదిగా పోలీసులు అనుమానించి అదుపులోకి తీసుకొన్నారు.

సంచీలో బాంబులు ప్రేలి ఒకవ్యక్తి మృతి

సెలవులను చంపడానికి ఒక వ్యక్తి [illegible] కొన్ని నాటు బాంబులు [illegible] వేయడం వల్ల ఆ వ్యక్తి గాయాలు తగిలి మరణించాడు. [illegible] జిల్లాలోని రాజేంద్రపూర్ లో [illegible]

WANTED

[illegible] బావుండును. [illegible] ద్రొక్కుతూ పరదేశ భాషలతో [illegible] భాష విద్వేషాలు [illegible] నష్టపరుచుతున్నదనీ, [illegible] కుండా ఉండటమే శ్రేయస్సు [illegible] గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

జక్కిరెడ్డి శశిధరరెడ్డి, అధ్యక్షుడు, సిద్ధిపేట తాలూకా, మెదక్— 502 115.

ఇది సమంజసమా ?

ఆర్యా, గత ఇరువది రెండు సంవత్సరములుగా ఇర్రమంజిల్ కాలనీలోని ఆరు వందల ప్రభుత్వ గృహములందు నివసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను ఖాళీ చేయించి, ఈ ఇళ్లను కొత్తగా నెలకొల్పిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉద్యోగులకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటం బాగా బాధ్యతారహితమయిన విషయం.

ఈ కొత్త ఇన్‌స్టిట్యూట్ ఇర్రమంజిల్ కాలనీకి అతి దగ్గరగా ఉండటం వలన ఈ నిర్ణయం చేయబడింది. అంటే దేశంలోని అనేక ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లు మొ. సిబ్బంది వారివారి ఆసుపత్రులకు దగ్గరలోనే నివసిస్తున్నారా ?

అంతగా కావాలనుకొంటే ఈ సంస్థ కోసం ఏ బంజారా హిల్స్ ప్రాంతంలోనో కొత్తగా ఇళ్లు కట్టించి వచ్చు గదా? 22 సం.ల నుండి ఉన్నవారిని ఖాళీచేయమనడం పూర్తిగా అసమంజసం, అన్యాయం, బాధాకరం.

ఈ ఇళ్ల నుండి ఖాళీ చేయించబడిన వారందరికీ ఎర్రగడ్డలో హౌసింగ్ బోర్డు కట్టిన ఇళ్లు, లేదా వనస్థలిపురంలోని ఇళ్లు ఇవ్వబడతాయన్న వార్తలు వినవస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను దూరంగా నెట్టివేయాలనుకోవటం పూర్తిగా విపరీతమయిన విషయం.

ఇర్రమంజిల్ కాలనీలో నివసిస్తున్న ఆరువందల రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు మరియు వారి కుటుంబాల తరపున, ఆంధ్రప్రదేశ్ ద్వారా ముఖ్యమంత్రి శ్రీయుత చెన్నారెడ్డిగారికి వినయపూర్వకంగా ఇర్రమంజిల్ కాలనీ ప్రభుత్వ గృహముల నుండి మమ్మలను ఖాళీ చేయించే నిర్ణయం ఉపసంహరించమని విజ్ఞప్తి చేయుచున్నాను. సానుభూతితో వ్యవహరించమని కోరుచున్నాను.

నున్నా మధుసూదనరావు, [illegible]244 ఇర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్. 500004.

జీతము స్కేలు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము కుటుంబ నియ